




కాలుష్య ఉద్గారాలను తగ్గించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నేషనల్ క్లీన్ హెయిర్ ప్రోగ్రాం (ఎన్.సి.ఎ.పి) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి నేతృత్వంలో మద్రాస్ ఐఐటీ కు చెందిన విద్యార్థులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో స్వచ్ఛమైన వాయువును వాతావరణంలో ఉంచేందుకు గాను అవసరమైన రోడ్ డస్ట్ కలెక్టర్స్, ఎయిర్ ప్యూరిఫైయర్స్ తదితర ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ విధానాలను నగరంలో అమలు చేసేందుకు అవసరమైన పరికరాల పనితీరును పరిశీలించామని తెలిపారు. నగరపాలక సంస్థ ఎస్. ఈ. రామ్మోహన్ రావు, రక్షా గ్రీన్ సొల్యూషన్ చంద్రమౌళి, ఈ.ఈ.లు రహంతు జానీ, శేషగిరిరావు, శ్రీనివాసరావు, డాక్టర్ ఏజాహిల్, ఎన్.కాస్,రాఫీ, ఐఐటి మద్రాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యకు ప్రాణప్రతిష్ట చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో ప్రభుత్వ విద్య మరణశయ్యపై ఉందని, ఈ ప్రమాదాన్ని గుర్తించి ప్రాణప్రతిష్ట చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో జరుగుతోన్న మార్పులు..తద్వారా రాబోయే ప్రమాదాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కుటుంబం విద్యావిధానంతో ప్రభావితం అవుతుందన్నారు. అయోధ్యలోని శ్రీరామునికి ప్రాణప్రతిష్ట చేయగ ిలిగినటువంటి శక్తికలిగిన మోడీ విద్యకు ప్రాణప్రతిష్ట చేయడం చేతకాని పనికాదన్నారు. ప్రాణప్రతిష్ట చేయాలంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 4 శాతం ప్రభుత్వ విద్యకు కోత విధించిందన్నారు. అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుందని, అందులో అయినా విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కావాల్సిన నిధులు కేటాయించాలన్నారు. గత ప్రభుత్వం 117 జీఓను తీసుకొచ్చి విద్యావ్యవస్థను ఆరు ముక్కలు చేసి రాష్ట్రంలో గందరగోళ పరిస్థితిని కల్పించిందన్నారు. ఎక్కడ 1వ తరగతి విద్యాబోధన ఉంటుందో, ఎక్కడ 6వ తరగతి విద్యాబోధన ఉంటుందన్నారు. ఎక్కడ ఇంటర్ విద్యాభోదన ఉంటుందో తెలియని పరిస్థితి కల్పించిందన్నారు. ఒక చోట అంగన్‌వాడీలతో కలిపి 1వ తరగతి విద్యాబోధన చేస్తారని, మరో ప్రాంతంలో ఇంటర్‌తో కలిసి విద్యాబోధన నిర్వహిస్తే మరో చోట 3వ తరగతిని తీసుకొచ్చి 10వ తరగతి బోధన జరిగే దగ్గర కలిపేస్తారన్నారు. అస్తవ్యవస్తంగా తయారైందన్నారు. ప్రపంచ బ్యాంకుల షరతులకు లోబడి ప్రభుత్వ విద్యను కుదించే పనిచేస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దాదాపు 20 వేల పాఠశాలలు సింగిల్ టీచర్ల స్కూల్స్‌గా మారిపోతున్నాయన్నారు. విద్యార్థులు, టీచర్ల నిష్పత్తిని పెంచి 35 వేల స్కూల్స్‌ను కలిపివేస్తున్నార్నారు.సింగిల్ టీచర్ల పాఠశాలలుగా మారిపోయిన అనంతరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో వాటిని మూసివేస్తారన్నారు.గత ప్రభుత్వ హయాంలో 10వ తరగతి లోపు విద్యాభోదన చేసే పాఠశాలలు 20 శాతం మూతపడ్డాయన్నారు.దీని కారణంగా 30 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దు అయ్యాయన్నారు. ఉద్యోగావకాశాలు కల్పిస్తామంటూ అధికారంలోకి వచ్చి ఉన్న ఉపాధ్యాయ పోస్టులు రద్దు చేస్తున్నారని, డిఎస్‌సి ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు డిఎస్‌సిని ప్రభుత్వం ఎప్పుడు ప్రకటిస్తుందా అని ఎదురుచూస్తున్నారన్నారు. దీని వల్ల 10వ తరగతిలోపు విద్యార్థులు 50 శాతం ప్రభుత్వ పాఠశాలల నుంచి కార్పొరేట్ పాఠశాలల్లో చేరిపోయారన్నారు. హైస్కూల్ విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని భావిస్తే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తల్లికి వందనం అమలు చేయలేదన్నారు. ఒక విద్యాసంవత్సరం మొత్తం ప్రభుత్వం దగ్గర నిదులు లేవని తల్లికి వందనం పథకాన్ని నిలిపివేసిందన్నారు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేయకుండా టిడిపి ప్రభుత్వం వాయిదా వేయడం అనర్థదాయకమన్నారు. ఈ బడ్జెట్‌లో అయినా తల్లికి వందనం అమలు చేసేందుకు నిధులు కేటాయించి ఈ విద్యాయ సంవత్సరంలో విద్యార్థుల తల్లులుకు అందజేయాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం ఆయ్యే నాటికి డిఎస్‌సి ప్రకటించి ఉపాధ్యాయ పోస్టుల భర్తీని పూర్తిచేయాలన్నారు. 40వేల పోస్టులున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ సరికొత్త విధానాలు అమలు చేయడం వల్ల 24 వేల పోస్టులకు కోతపెట్టిందన్నారు. ఇంటర్ విద్య మరీ దారుణంగా ఉందన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రద్దు చేయడం విద్యార్థులకు ప్రస్తుతానికి బాగానే ఉంటుందన్నారు. రెండవ సంవత్సరం పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థులపై భారం ఎక్కువ అవుతుందన్నారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షలు నిర్వహించడం ద్వారా రెండవ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు భారం తగ్గిపోతుందన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం దారుణంగా ఉందని, 169 ప్రభుత్వ కళాశాలలున్నాయన్నారు. ఎయిడెడ్ కళాశాలలు పూర్తిగా మూతపడ్డాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండేదని, విద్యాదీవెన, వసతి దీవెన పేరు ఏదైనా ఉన్నప్పటికీ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ బిల్లు చెల్లిచండం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పటి నుంచి అమలు చేశారన్నారు. 2014లో టిడిపి ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగించినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం వీటిని అమలు చేయలేదన్నారు. యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామక అధికారం గవర్నర్లుకు కేంద్ర ప్రభుత్వం అప్పగించడం దారుణమన్నారు. రమైన జీవితాన్ని గడుపుతు న్నారన్నారు. విద్యార్థి దశ నుంచి ఎన్నికలు నిర్వహించడం ద్వారా యువతకు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, అటువంటి వారికి ఎన్నో విలువలుంటాయన్నారు. తొలుత నగరంలో మూడు రోజులు పాటు నిర్వహించిన సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలకు వామపక్ష అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. నగరంలో నిర్వహించిన సిపిఎం రాష్ట్ర మహాసభలు కమ్యూనిస్టు ఉద్యమ పునర్జీవానికి తోడ్పడుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, ఎం. మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, మూలి వెంగయ్య, రెహానాబేగం, తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు పక్కన జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా నాయకులు

ప్రాచీన ఆలయాలకు పూర్వ వైభవం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రథసప్తమిని రాష్ట్ర పండుగగా ప్రకటించినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని మూలాపేట శ్రీ మూలస్థానేశ్వరస్వామి ఆలయాన్ని మంత్రి సందర్శించి మహాశివుడిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలోని సూర్యభగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అరసవెల్లిలోని ప్రముఖ సూర్య భగవానుడి ఆలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రథసప్తమి వేడుకలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఘనంగా రథసప్తమి పూజాకార్యక్రమాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెప్పారు. జిల్లాలో 18 ప్రసిద్ధ ఆలయాల పునఃనిర్మాణానికి రూ.38 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్లు కోవూరు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసరావు, ఈవో అర్వభూమి శ్రీనివాసులు ఉన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఆనం

వైసిపి వ్యూహానికి టిడిపి బెంబేలు

మాజీ మంత్రి 'కాకాణి' ఎద్దేవా

ప్రజాశక్తి-నెల్లూరు :డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైసిపి ఎన్నికల గుర్తుపై గెలుపొందిన కార్పొరేటర్లందరూ వైసిపి అభ్యర్థికే ఓటు వేయాలని అధిష్టానం విప్ జారీ చేయడంతో టిడిపి నాయకులు భయాందోళనలకు గురయ్యారని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోవూరు ఇన్‌ఛార్జి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ అభ్యర్థికి టిడిపి బి.ఫారం ఇచ్చేందుకు జిల్లా నాయకుల్లో పొంతన లేకపోయిందని ఎద్దేవా చేశారు. చివరకు వైసిపి నుంచి వెళ్ళిన వారి సహయాంతో ఇండిపెండెంట్‌గా డిప్యూటీ మేయర్ స్థానానికి అభ్యర్థిని పోటీకి నిలిపారన్నారు. కూటమి అరాచకాలపై పోలీసులు ఉదాసీనంగా ఉంటున్నారని, ఇది సరికాదన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పన్ను బకాయి వసూళ్లు వేగవంతం : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి,వంద శాతం లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూర్య తేజ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, హౌసింగ్ విభాగం అధికారులు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.నగర వ్యాప్తంగా విద్యుత్ వీధి దీపాలను సోమవారం నాటికి అమర్చేలా చర్యలు తీసుకుని పనులు పూర్తయ్యేంత వరకు పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. 30 మంది సిబ్బందిని ప్రత్యేకంగా వీధి దీపాలు అమర్చేందుకు నియమించుకుని వారంలోపు నగర వ్యాప్తంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని విద్యుత్ శాఖ ఎస్.ఈ. విజయన్ కు కమిషనర్ సూచించారు.

సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని, సామాన్య ప్రజలకు కరెంటు బిల్లు తగ్గించుకోడానికి సోలార్ సూర్యఘర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని అందులో 30శాతం సబ్సిడీ లభిస్తుందని వివరించారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :నగర వ్యాప్తంగా ఉన్న టిడ్కో గృహలలో ఇప్పటి వరకు 17,520 గృహాలు నిర్మాణాలు పూర్తయి లబ్దిదారులకు అందుబాటులో ఉన్నాయని, అందులో 7636 గృహలను ప్రజలు స్వాదీనం చేసుకుని నివాసం ఉంటున్నారని కమిషనర్ తెలిపారు. ఇంకా 9792 గృహలలో కుటుంబాలు చేరలేదని, వారందరికీ అవగాహన కల్పించి గృహలలో చేరేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. గృహ సముదాయాల ప్రాంగణలలో అన్ని మౌళిక వసతులను కల్పించి అన్ని రకాలుగా నివాస యోగ్యంగా అభివద్ధి పనులను చేపట్టామని తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయన్, టిడ్కో ఎస్.ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-నెల్లూరు : పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోల కార్యక్రమం ఎస్పి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పి జి.కష్ణకాంత్ ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం కుటుంబం,పిల్లల కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి, ఎన్నో త్యాగాలు చేసి ఉంటారని. వారి యోగక్షేమాలు చూసుకోవడం పిల్లల బాధ్యత. చిన్న పలకరింపే తల్లిదండ్రులకు ఎంతో మనోధైర్యం, ఆనం దాన్నిస్తుంది. ఓపికతో బాగా చూసుకోవాలని ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారుల పిల్లలకు సూచన చేశారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య , టౌన్ డిఎస్పి సింధుప్రియ, యస్.బి. డిఎస్పి శ్రీనివాసరావు, ఎస్‌బి-1 సిఐ వెంకటేశ్వరరావు,ఎస్‌బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి,ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ఐ హెచ్‌జి శ్రీ పాల్ రాజు, ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్ పాల్గొన్నారు.



టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునైటెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్టులో కందుకూరు నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ విద్యార్థిని షేక్ హీన ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల చదువుకు స్కూల్ యాజమాన్యం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రశంసించారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని స్కూలు కరస్పాండెంట్ షాలిని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి బాల బ్రహ్మం, మర్రెడ్డి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.



పలుచోట్ల పొలం పిలుస్తోంది..!

గుడ్లూరు రూరల్ : మండలంలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

ఆరోగ్య కార్యకర్తలకు సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గత నెల లో నిర్వహించి ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించుకుని ఈనెలలో మెరుగైన ఆరోగ్య కార్యక్రమాలు, ప్రతి గ్రామంలో చేపట్టాలని సిహెచ్ఓ భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్,వరలక్ష్మి, సూపర్వైజర్లు ఉన్నారు.



నాణ్యమైన ఆహారం అందించాలి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : విద్యార్థులకు క్వాలిటీ ఫుడ్ అందిం చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాలకొండ, అయ్యవారిపల్లె, చుండి, వలేటివారిపాలెం, పోకూరు, చెర్లోపాలెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాటశాలలు, రేషన్ ఎండీయూ వాహనాలను ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయభాస్కర్రెడ్డి మం గళవారం తనిఖీలు చేశారు. చుండి అంగన్వాడీ కేంద్రంలో గుడ్లను తూకం వేయడంతో 32 గ్రాముల నుండి 40 గ్రాములు లోపు ఉండడంతో అసంతప్తి వ్యక్త చేశారు. గుడ్డు 45 నుండి 55 గ్రాముల లోపు బరువు కలిగి ఉండాలని, అలాంటింది 32 గ్రాములు బరువు ఉండడమేమిటని సంభందిత అదికారుల ద్వారా కాం ట్రాక్టర్తో ఫోన్లో మాట్లాడి 50 గ్రాముల బరువు కలిగిన గుడ్లను సరఫరా చేయాలని సూచించారు. డ్వామా పీడి గం గాభవాని, డిఎస్ఓ అంకయ్య ఏసీడీపీఓ అనూరాధ, డిప్యూటీ డీఈఓ జానకీరామ్, సీడీపీఓ శర్మిష్ట, పాల్గొన్నారు.

పజాశక్తి-కందుకూరు : పట్టణంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఆయన వచ్చే విషయం ముందుగానే తెలియడంతో కందుకూరులోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు జాగ్రత్తలు పడ్డాయి. ఆహారంలో లోపాలను సరి చేసుకొని అన్ని సక్రమంగా ఉన్నట్టు చూపించారనే విమర్శలు వచ్చాయి. కందుకూరు కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులగురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం సరిగా పిల్లలకు అందించడం లేదని అనేక విమర్శలు నేరుగా తన దృష్టికి వచ్చాయని ఫుడ్ కమిషన్ చైర్మన్ విలేకర్ల సమావేశంలో చెప్పారు. ఆ పాఠశాలలో ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటించినప్పుడు చిన్నచిన్న లోపాలు తప్ప అన్ని సక్రమంగా ఉన్నాయని చెప్పడం విశేషం. ముందస్తు సమాచారం అందడంతో అన్నిచోట్ల అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారనేది స్పష్టమవుతోంది.


వలేటివారిపాలెంలో..

వాహనచోదకులు జాగ్రత్తలు పాటించాలి : ఆర్‌టిఒ

ప్రజాశక్తి-కందుకూరు

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని పామూరు రోడ్డు జంక్షన్ వద్ద కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై పలు వాహనచోదకులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అదే విదంగా కార్ నడుపు నప్పుడు సీట్ బెల్ట్ ధరించుట వల్ల కలిగే ప్రయోజనాల గురించి లక్ష్మీ వివరించారు. కందుకూరు టాక్సీ స్టాండ్ ఓనర్, డ్రైవర్‌లకి రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగినది. మద్యం సేవించి వాహనమును నడపరాదని, తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే వాహనమును నడపాలని కోరారు కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు , నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి గోపి నాయక్ పాల్గొన్నారు.



కేన్సర్ నివారణపై సమిష్టి పోరు

ప్రజాశక్తి-నెల్లూరు :ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అంకాలజీ అసోసియేషన్లలతో కలిసి అపోలో హాస్పిటల్స్ దేశ వ్యాప్తంగా క్యాన్సర్ నివారణకు చర్యలు ప్రారంభించిందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లూరులో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. నెల్లూరు అపోలో హాస్పత్రిలో ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ హరిత, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ మనోభిరామ్‌లతో కలిసి శ్రీరామ్ సతీష్ మాట్లాడారు. ఐసిఎంఆర్, ఐఎంఏ , స్టేట్ అంకాలజీ అసోసియేషన్లతో కలిసి అపోలో హాస్పిటల్స్ దేశ వ్యాప్తంగా క్యాన్సర్ నివారణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు.



మాట్లాడుతున్న అపోలోవైద్యులు

'మెడికవర్'లో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

నగరంలోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో ఈనెల 28వ తేదీ వరకూ మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనికి సంభందించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల పోస్టర్ ను నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (నుడా) ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సతీష్, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హాస్పిటల్ యాజమాన్యాన్ని కొనియాడారు. అనంతరం డాక్టర్ బింధు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. సాధారణంగా అయితే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు రూ.3000/-లు ఫీజును చెల్లించాల్సి ఉందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అన్న క్యాంటీన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను మంగళవారం టిడిపి నాయకులు సందర్శించారు. పేదలకి భోజనాలను వడ్డించిన కందుకూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు వడ్డించారు. జగదీష్ చంద్ర నాయుడు జన్మదినంను పురస్కరించుకొని ఉచిత భోజన సదుపాయం ఏర్పాటును మలేశ్వరరావు పర్యవేక్షించారు. భోజనాన్ని రుచి చూసి సంతప్తిని వ్యక్తం చేశారు. అతని వెంట పట్టణ టిడిపి ప్రదాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ముచ్చు ఓంకార్ అన్న క్యాంటీన్ భాద్యులు గుండవరపు లక్ష్మి ఉన్నాడు.

'ఉపాధి' పనులపై సమీక్ష

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :అన్ని గ్రామ పంచాయతీల్లో కూలీలకు అవగాహన కల్పించి 'ఉపాధి' పనులు ప్రారం బించాలని డ్వామా పీడీ గం గాభవాని తెలిపారు. వలేటివారిపాలెం ఉపాదిహామి కార్యాలయంలో సిబ్బందితో మ ంగళవారం సమీక్ష జరిగింది. ఈ సమీక్షా సమావేంలో పిడి గం గాభవాని మాట్లాడారు. ప్రతి కూలికి రోజుకు రూ. 300 వేతనం తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎపిడి బాబూరావు, ఎపిఒ ఉమామహేష్ జేఈ వంశీకష్ణ, టీఏలు ప్రసాద్, మాలకొండయ్య, నాగార్జున అశోక్, చినమాలకొండయ్య పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న పీడీ గంగాభవాని

రీ సర్వేపై సబ్ కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని విఆర్ కోటుఎం జరుగుతున్న భూముల రీ సర్వే పనితీరుపై కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సమీక్ష చేశారు.మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆమె రీ సర్వే జరుగుతున్న దీని గురించి తెలుసుకున్నారు. విఆర్ కోట గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని రీ సర్వే చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న సర్వే గురించి తహసిల్దార్ సీతామహాలక్ష్మి సబ్ కలెక్టర్ కు వివరించారు.జరుగుతున్న పనుల గురించి ఆమె సంతప్తి వ్యక్తం చేసి ఇదే విధంగా పనిచేస్తూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య, వీఆర్వోలు,గ్రామ సచివాలయ సర్వేయర్లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ఓవి రోడ్డులో ఉన్న బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజ్‌లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహిం చారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం ఆటల పోటీలలో, పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ అక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ..డిగ్రీ అనంతరం కోర్సుల పై దష్టి సారించి భవిష్యత్తు లో తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకి సూచించారు.విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు,చైర్మన్ ఉన్నం భాస్కరరావు తనయుడు మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితర కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అప్రమత్తం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : టెక్నాలిజీని వినియోగిం చుకుంటూ, నిత్యం కొత్త ఎత్తుగడలతో ఎవరూ ఊహించని విధంగా సైబర్ నేరాలకు తెగబడుతున్నారని, వాటి పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేష్‌బాబు తెలిపారు. మం డలంలోని కాకర్లవారిపాలెం, వలేటివారిపాలెం స్టేట్ స్టేట్ బ్యాంకుల్లో మంగళవారం కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేష్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు ఇన్విస్టిమెంట్ పేరుతో ఆశ చూపి ఈ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వినియోగదారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



రథ సప్తమి వేడుకల్లో ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కోవూరు ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తిరుమల శ్రీ వారి వాహన సేవలో పాల్గొన్నారు. తెల్లవారు జామున నిర్వహించిన సూర్య ప్రభ వాహన సేవలో టిటిడి బోర్డు ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు గారు, ఇతర బోర్డు సభ్యులతో కలిసి ఆమె వాహన సేవలో పాల్గొని శ్రీ వారి ఆశీసులు అందుకున్నారు. రథ సప్తమి ఏర్పాట్లపై ఆయా అధికారులతో ప్రశాంతి రెడ్డి మాట్లాడారు.

డెంగీ నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ఎన్‌బిటి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని పొదలకూరు రోడ్డులోని లేక్ వ్యూ కాలనీ 9వ వీధి లో అనుమానిత డెంగు కేసు ప్రబలిన ప్రాంతంలో లార్వా సర్వే,పిడిపి వర్క్ , ఫీవర్ సర్వే ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ కార్యక్రమాలను జిల్లా సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు పరిశీలించారు. ఆయన ఆ యా ప్రాంతాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకొని దోమల పెరుగుదల జరగకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ యు ఓలు , ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు

బాల్య వివాహాలు సరికాదు

ప్రజాశక్తి-కందుకూరు :చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ ప్రోగ్రామ్ టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున మంగళవారం జరిగింది. ఆ ప్రోగ్రాం ఆఫీసర్ కలగొట్ల హజరతయ్యా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రంలో చైల్డ్ మ్యారేజిల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కళశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యాపారంతోనే ఎదిగాను : రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

ఎవరినీ మోసం చేయలేదని, తన తరహాలో వ్యాపారం చేసుకుని పైకి వచ్చిన వాడినని మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఎవరు ఏం చేశారో అందరికీ తెలుసు అని అన్నారు. తాను బతికినంత కాలం నీతి నిజాయితీ గల రాజకీయాలే చేస్తానని తెలియజేశారు. సమావేశంలో నియోజకవర్గ వైసిపి నాయకులందరూ పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యసంఘం బలోపేతమే లక్ష్యం



ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలో గ్రామీణ వైద్య సంఘం బలోపేతమే లక్ష్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్రబాబు తెలిపారు. నెల్లూరు పురమందిరంలోని రీడింగ్ రూంలో మంగళవారం జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని మారుమూల గ్రామ ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తూ ఎంతో సేవ అందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో గ్రామీణ వైద్యులు అందించిన సేవలు నేటికీ ప్రజల హృదయాల్లో మనకు ఎంతో గౌరవ స్థానం ఉందన్నారు. ప్రభుత్వ కేన్సర్ చికిత్సల సందర్భంగా నివారణ చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో రోజారాణి, గోవింద్ స్వామి, సుబ్బయ్య శ్రీనివాసులు, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



ప్రజాశక్తి-కావలి : కొండాపురం మండలం సాయిపేట మాజీ సర్పంచ్, భీమవరప్పాడు మాజీ పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కొండాపురం మండలం మాజీ కన్వీనర్ తాటికొండ రామమూర్తి జయంతి సందర్భంగా మంగళవారం వారి కుమారులు లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్, సాయిపేట సొసైటీ సంఘం అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్‌లు సాయిపేట ఎస్.టి. కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్‌వాడీ పాఠశాల పిల్లలకు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ముడిగొండ మాలకొండారెడ్డి మట్లాడుతూ రామమూర్తి గ్రామ సర్పంచ్‌గా, భీమవరప్పాడు పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులుగా, నామినేటెడ్ పోస్టైనా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా, మాగుంట పార్వతమ్మ ఎంఎల్‌ఏగా వున్న సమయంలో కొండాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా సాయిపేట పంచాయతీ ప్రజలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. రామమూర్తి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయులని అన్నారు. సాయిపేట స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ తాటికొండ రామమూర్తి హైస్కూల్‌లో అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. మరణానంతరం ఆయన కుమారులు ఉన్నత పాఠశాలలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారన్నారు. సామాజిక కార్యకర్త గంటా అరుణ మాట్లాడుతూ అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలో ప్లేట్లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యుగంధర్, మల్లికార్జున్, అంగన్‌వాడీ టీచర్లు, టిడిపి నాయకులు వల్లూరు వెంకటేశ్వర్లు, గొర్రెపాటి ఆధయ్య, సాయిపేట అభివృద్ధి వేదిక గంటా శ్రీను, గంటా అనసూయమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ఇటీవల, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, దివంగత బి వి రత్నమ్మ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ఎస్.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో మంగళవారం బివి.రత్నమ్మ చిత్రపటానికి పూలమాలను సమర్పించి ఘన నివాళులర్పించారు. పిదప 10వ తరగతి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత శాస్త్రం (మ్యాథమ్యాటిక్స్) టాలెంట్ టెస్ట్‌లో విజేతలు మొదటి ర్యాంక్ కెవిపిఆర్.భార్గవి 98మార్కులు జెడ్.పి.హెచ్.ఎస్. బ్రాహ్మణక్రాక, రెండవ ర్యాంక్ జి.జ్ఞాపిక 96మార్కులు, జడ్.పి.హెచ్.ఎస్. విండమూరు, ఎస్.మహాలక్ష్మి, 94మార్కులు మూడవ ర్యాంక్ భాష్యంస్కూల్, కావలి సాధించారు. ఈ ముగ్గురికి ఒక్కొక్కరికి నగదు బహుమతిగా రూ.1000, మెమెంటో, ప్రశంసా పత్రం, రైటింగ్ ప్యాడ్, ప్రోత్సాహక బహుమతిగా 11మంది విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్స్ రైటింగ్ ప్యాడ్స్, ముఖ్యఅతిథి, కావలి ఫైర్ సర్వీస్ ఆఫీసర్, రామ్ సిద్ధార్థ, ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల కరతాళ ధ్వనుల మధ్య పంపిణీ చేశారు. విశ్రాంత వసతి గృహ సంక్షేమ అధికారి, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్.బాషా, అధ్యక్షతన, విశ్రాంత ఉపాధ్యాయులు, వై.రఘునాధరావు, హ్యాపీసేవాసంస్థ ఘనిబాషా హాజరై మాట్లాడారు.

హోమియోపతి మందుతో జబ్బులు మాయం

ప్రజాశక్తి-కావలి : అనారోగ్యం వచ్చినప్పుడు హోమియోపతి మందులు వాడడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా జబ్బులు నయమవుతాయని ప్రముఖ హోమియోపతి వైద్యులు కె.ఎం.ప్రకాష్‌రాజు పేర్కొన్నారు. పట్టణంలోని క్రిస్టియన్ పేట మొదటి లైన్‌లో రాజుస్ హోమియో కేర్ సెంటర్‌లో మంగళవారం ఆయన ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనసైటిస్, సయాటికా, సంతానలేమి, అలర్జీ, మైగ్రేన్, థైరాయిడ్, గర్భకోశ సమస్యలతో పాటు కిడ్నీలో రాళ్లను ఆపరేషన్ లేకుండా క్రమం తప్పకుండా హోమియోపతి మందులు వాడడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఎలాంటి వ్యాధులకైనా ఆపరేషన్ లేకుండా మందులు వాడడం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని తెలిపారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన రోగులను పరీక్షించి సుగర్, బిపి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పీజీ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి : ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా మంగళవారం కావలి విఎస్‌యు పీజీ కాలేజీలో జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, అమర రాజా బ్యాటరీస్, క్రిస్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలు కల్పించారు. నిరుద్యోగ యువత 49మంది హాజరు కాగా 20 మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ మేళాలో సెలెక్ట్ అయిన వారికి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరారెడ్డి అభినందనలు తెలియజేశారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-బిట్రగుంట : ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సహకారంతో బోగోలు మేజర్ పంచాయతీకి భారీగా నిధులు సమకూర్చినట్లు మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు బోగోలు పంచాయతీ బేతనిపేట, ఎస్.టి కాలనీలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రూ.18 లక్షలతో సైడ్ కాలువలు, 15 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. విశ్వనాథరావుపేట పంచాయతీ ఎంపిపి పాఠశాల పక్కన గ్రావెల్ రోడ్డును టిడిపి సీనియర్ నాయకులు సుధీర్ బాబు, శ్రీధర్, కిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం పనులు ప్రారంభించారు. ఈ నెలాఖరకు పనులను పూర్తి చేసి ఎంఎల్‌ఎ చేతుల మీదుగా సిమెంట్ రోడ్లను ప్రారంభిస్తామని తెలిపారు. టిడిపి నాయకుడు సుభాన్ భాషా, తదితరులున్నారు.

కోళ్ల ఆరోగ్యంపై జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి-వరికుంటపాడు : కోళ్ళల్లో తలలు వాయడం, నల్ల బడడం, పారడం ముడుక్కోవడం ముక్కులు కారటం, మేత తినకపోవడం వంటి లక్షణాలతో మరణాలు సంభవిస్తూ ఉన్నాయని, వాటి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి రాఘవేంద్ర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్ల పెంపకందారులు తగు జాగ్రత్తలు తీసుకుని కోళ్లను అనారోగ్య బారిన పడకుండా ఆర్థికంగా నష్టపోకుండా ముందుగానే మేల్కోవాలన్నారు. ఈ మధ్య కాలంలో కొక్కెర వ్యాధి వల్ల అధికంగా మరణాలు సంభవిస్తూ ఉన్నాయన్నారు. కావున పశు సంవర్ధక శాఖ సిబ్బందిని కలిసి ప్రభుత్వం ఉచితంగా అందజేసే టీకాలను కోళ్లకు వేయించుకుని వ్యాధి బారిన పడకుండా తమ కోళ్లను కాపాడుకోగలరని సూచించారు. కోళ్లను షెడ్లలో లేదా ఫారాలలో పెంచుకొనే రైతులు జీవసంరక్షణ చర్యలు అవలంభిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవైనా చనిపోయిన కోళ్లు ఉంటే వాటిని దగ్గరలోని పశు వైద్యశాలకు తీసుకు వెళ్లి శవ పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ చేసుకుని తగు చికిత్సలు చేయిస్తూ పశు వైద్యాధికారుల సూచనలను పాటించాలని తెలిపారు. మరణించిన లేదా చనిపోయిన కోళ్ల కళేబరాలను కాలువలలో చెరువులలో ఆరుబయట ప్రదేశాలలో జీవ సంచారం ఉన్న స్థలాలలో పడవేయడం వంటి చర్యలు చేయరాదన్నారు. కళేబరాలను పూడ్చడం లేదా కాల్చడం ద్వారా వ్యాధి ఇతర ఆరోగ్యవంతమైన కోళ్లకు ప్రభలకుండా కాపాడవచ్చని తెలిపారు. ఏవైనా బాగా లేకపోవటం, అధిక మరణాలు ఉండటం వంటివి ఉన్నచో లేదా సలహాలు, సూచనల కోసం దగ్గరలోని పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. బాగా ఉడకబెట్టిన మాంసం లేదా కోడి గుడ్లు తినడం వల్ల వ్యాధి అనేది మనుషులకు సంక్రమించదన్నారు. కావున అనవసరపు అపోహలకు తావు ఇవ్వరాదని తెలియజేశారు.

పొగాకు క్యూరింగ్ పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు



క్యూరింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మండలంలోని డి.సి.పల్లి పొగాకు బోర్డు పరిధిలోని జలయ్య నగరం, ముస్తాపురం, నెల్లూరుపాలెం, రావులకొల్లు, డి.సి.పల్లి గ్రామాలను రైతు మిత్ర బృందంతో కలిసి పొగాకు కంపెనీ ప్రతినిధులు బోర్డు సిబ్బంది పొగాకు పంటను, పొగాకు క్యూరింగ్‌ను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలిచ్చారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, కందుకూరు వేలం కేంద్రం ఎస్.జి. ఒ.శివకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్, ఐ.టి.సి ప్రతినిధి వెంకట రావు, జి.పి.ఐ. ప్రతినిధి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పొగాకు ఎక్కువగా పండిస్తున్నారని, అలాగే రాష్ట్రమంతా కూడా పొగాకు సాగుకు డిమాండ్ ఎక్కువగా పెరిగిందని, దానివల్ల ధరలు ఆశించినంత లేకపోవచ్చని తెలిపారు. అయినా ఇప్పటికీ పొగాకు నాటాలనుకునే రైతులు మానుకోవాలన్నారు. ప్రస్తుతం నాటే పొగాకు నాణ్యత రాదని, నాణ్యతలేని పొగాకును పండించడం వల్ల నష్టాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాగే రైతులు మంచి నాణ్యతగల పొగాకు పండించాలని, దానికి కావాల్సిన వ్యవసాయ పద్ధతులు అన్ని పాటించాలని, అనగా మంచి నారును ఎన్నుకోవటం, డిసెంబర్ లోపు నాట్లు వేయటం, నత్రజనికి సంబంధించిన ఎరువులు మోతాదుకు మించి వేయకపోవడం, పొటాష్‌కు సంభందించిన ఎరువులు తప్పనిసరిగా వేయటం, అవసరం మేరకే పురుగు మందులు తగిన మోతాదులో మాత్రమే వాడటం, కలుపు లేకుండా అంతర సేద్యాలు చేసుకోవటం, పక్వానికి వచ్చిన ఆకులని మాత్రమే రేల్చడం, పండిపోయిన ఆకులని వదిలేయటం, బ్యారెన్లో వెయ్యి కర్రలు లోపు పెట్టి ఓవర్‌లోడ్ కాకుండా చూడటం, బ్యారెన్ ఫైర్ ఆక్సిడెంట్ కాకుండా ఇసుక జాలరు అమర్చి, క్యూరోమీటర్లను వాడాలన్నారు. బ్యారెన్ నుండి దింపిన కర్రలను పందిళ్ల కింద పెట్టడం, మండెలు చిన్నవిగా వేసుకోవటం, పొగాకును కింద వేయకుండా తార్పలిన్ పట్టలు పైన వేయటం వంటి పద్ధతులు పాటించడం వల్ల మంచి నాణ్యమైన పొగాకు పండించవచ్చని తెలియజేశారు. కొన్ని పొలాల్లో పొగాకు మల్లె ఉందని, దానికి వచ్చే పంట కాలంలో పొగాకు వేయకుండా నువ్వులనే పంట లతో పంట మార్పిడి చెయ్యాలని, లేకుంటే పొగాకు మల్లెను నియంత్రించలేమన్నారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, కందుకూరు వేలం కేంద్రం ఎస్ జి ఓ శివకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ, ఐటిసి ప్రతినిధి వెంకటరావు, జిపిఐ ప్రతినిధి శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనంపై ఆందోళన

ప్రజాశక్తి-మర్రిపాడు



స్కూల్ గేటువద్ద ఆందోళన చేపడుతున్న తల్లిదండ్రులు

పాఠశాలల విలీనాన్ని ఆపాలని మంగళ వారం మండలంలోని బెడుసుపల్లిలో ప్రాథమిక పాఠశాల గేటుకు తాళం వేసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను కృష్ణాపురం మెయిన్ పాఠశాలలో విలీనం చేయాలని ప్రయత్నించగా తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా బడిని మాకు దూరం చేయొద్దు..' గ్రామంలో ఉన్న పాఠశాలను మార్చొద్దని తాము చదవలేమంటూ పాఠశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా పాఠశాలల విలీన ప్రక్రియ చేపట్టిందన్నారు. బెడుసుపల్లి గ్రామం నుండి రెండు కిలోమీటర్లు ఉన్న కృష్ణాపురం మెయిన్ పాఠశాలకు వెళ్లి చదువుకోవడం ఇబ్బంది అవుతుందన్నారు. అడవి ప్రాంతం కనుక చిన్నపిల్లలు వెళ్లలేరని తమ గ్రామంలోని పాఠశాలను తమకే కావాలంటూ ఎంఇఒ-2 ధనలక్ష్మికి వినతి పత్రం అందజేశారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-సంగం

స్థానిక చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద మంగళవారం జాతీయ రహదారిపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేమారెడ్డి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. డిజిటల్ అరెస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.

హార్ట్‌ఎటాక్‌కు ఉచితంగా ఇంజక్షన్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



వివరాలు తెలియజేస్తున్న మెడికల్ ఆఫీసర్ సునీల్

ప్రస్తుతం చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుండె సంబంధిత వ్యాధులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒకప్పుడు కాస్త వయసు పైబడినవారిలో ఈ సమస్య తలెత్తేది. అయితే మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా వయసుతో సంబంధం లేకుండా హార్ట్‌ఎటాక్ సంభవిస్తోంది. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తొలిగంటలో ఓ అత్యవసర ఇంజక్షన్ ఇస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. అయితే అది కాస్త ఖర్చుతో కూడిన వ్యవహారం. ఇంజక్షన్ అందుబాటులో లేకపోవటం, ఆర్థిక సమస్యల కారణంగా సరైన సమయంలో వైద్యం అందక గుండెపోటుతో మరణించిన వారి సంఖ్య అధికమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దానిపై దృష్టి సారించి గుండెనొప్పి రోగులకు మేలు చేకూరేలా చర్యలు చేపట్టింది. హబ్ అండ్ స్పోక్ విధానంలో సేవల విస్తరణ ద్వారా ఖరీదైన ఇంజక్షన్‌ను అవసరమైన రోగులకు ఉచితంగా అందిస్తోంది. అందులో భాగంగా ఇందుకూరుపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటుకు గురైన వారికి రూ.42 వేలు ఖరీదు చేసే ఇంజక్షన్ అందుబాటులో ఉన్నాయి. ఇంజక్షన్‌ను పూర్తిగా ఉచితంగా గుండెకు సంబంధించిన రోగాలకు ఇవ్వడం జరుగుతుందని ఇందుకూరుపేట మెడికల్ ఆఫీసర్ సునీల్ తెలియజేశారు. ఇప్పటివరకు ఆ ఇంజక్షన్ ఇచ్చి ఏడుగురు గుండెపోటుకు గురికావడంతో రోగులను కాపాడడారు. ఇప్పుడు కూడా ఈ ఇంజక్షన్ ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, గుండెకు సంబంధించిన రోగులు పరీక్షలు చేయించుకుని సదరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుముసముద్రంపేట గ్రామంలో మంగళవారం ఎస్ఐ సైదులు, ఎఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన సిసి కెమెరాలు, నాలుగు కూడలి ప్రాంతమైన నగర ఖాన్ల సెంటరు, దర్గా సెంటర్లోని ఫస్ట్ గేటు సెకండ్ గేటు, బస్టాండ్ సెంటర్లోని, పోలీస్ స్టేషన్‌కు వెళ్లే దారి, ఆత్మకూరుకు వెళ్లే దారి మొత్తం సిసి కెమెరాల నిఘా నీడలతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన కనపడే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ సిసి కెమెరాలు ఏర్పాటుకు తోడ్పాటు అందించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సంగం : మండలం జెండాదిబ్బ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఐ రాజేష్ సైబర్ నేరాలు, సాంఘిక రుగ్మతల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవ్‌టీజింగ్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై వారికి అవగాహన కల్పించారు. గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, సెల్‌ఫోన్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, ఉపాధ్యాయులున్నారు.



కాలిపోయిన ఇంటి ముందు పంచ

ఎంపిటిసి ఇంటికి నిప్పు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీ గుడిన్నెరవ గ్రామంలోని ఎంపిటిసి అంటి భాస్కర్ రెడ్డి ఇళ్ల సోమవారం రాత్రి దగ్ధమైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుటుంబీకుల వివరాల మేరకు.. సోమవారం రాత్రి 11 గంటల పైబడి ఎంపిటిసి ఇంట్లో పెద్దగా మంటలు రావడంతో స్థానికులు కేకలు వేయడంతో పక్కనే ఉన్న బంధువులు కుటుంబ సభ్యులతో ఎగిసిపడుతున్న మంటలను అక్కడే ఉన్న నీటితో అదుపు చేశామన్నారు. మంగళవారం ఉదయం ఎస్ఐకు ఫిర్యాదు చేశామని ఇప్పటి వరకు గ్రామంలో ఇలాంటి పరిస్థితి రాలేదని, ఇంతవరకు ఫ్లెక్సీలు చించడంతో వచ్చే చిన్నపాటి గొడవలు గ్రామంలో చర్చించి సర్దుబాటు జరుగుతా యని, ఇలాంటి దారుణానికి ఒడిగట్టిన వారిని గుర్తించి శిక్షించాలని, మరోసారి ఇలాంటివి పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారుడు కోరినట్లు తెలిపారు. అనంతరం ఉదయగిరి బిట్ - 1ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి సంఘన స్థలా నికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో ఘటన ప్రాంతానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న ఆత్మకూరు సిఐ గంగాధర్

రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ పేర్కొన్నారు. పట్టణంలోని మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ రోడ్డు ప్రమాదాలపై పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరిగితే కలిగే నష్టాలపై విద్యార్థులకు చిన్నప్పుడు నుంచి అవగాహన కలగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో అత్యధిక ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి 36వ జాతీయ రహదారి మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం వైద్యశాల సిబ్బందికి కావలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.కరుణాకర్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఎక్కువశాతం ప్రజలు ప్రాణాలు కోల్పోవడానికి ముఖ్య కారణాలు వాహనం నడుపుతూ సెల్ఫోన్ మాట్లాడటం, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు సీటు బెల్టును తరించక పోవడంతో అధికశాతంలో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. కార్యక్రమంలో కావలి మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.కరుణాకర్, బి.లక్ష్మీబాయి ఆధ్వర్యంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు తమ ప్రాణాలను కోల్పోకుండా హెల్మెట్లను ధరించాలని, కారులో ప్రయాణిస్తున్న వారు తప్పకుండా సీటు బెల్టును ధరించడంతో ప్రమాద సమయంలో ప్రాణాలు కోల్పోకుండా నివారించ అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి.స్వరూప రాణి, రోడ్‌సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ బి.పవన్ కుమార్, కోవూరు పల్లి డాక్టర్ పి.రాజశేఖర్, ఆర్.సులోచనమ్మ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణం ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న దేశానాయక్

గ్రామాలలోని చెరువులు, కొలనులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సుందరీకరణ పేరుతో తీసుకురావడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని జిల్లా జల వనరుల శాఖ ఎస్ఇ దేశా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళ వారం పట్టణంలోని ఆనకట్ట అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సుందరీకరణ పనులకు రూ.9 కోట్లు మంజూరయ్యాయని అందులో ఇప్పటికీ రూ.7కోట్ల పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇప్పటికే ఆనకట్టకు రివిట్‌మెట్ తదితర పనులు తుది దశలో ఉన్నాయని మిగతా రెండు కోట్లతో వాకింగ్ ట్రాక్స్, చైర్స్ లైటింగ్ టైల్స్ గ్లాస్ పిట్టింగ్‌తో పనులను ఇఇ పరివేక్షణలో పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే గ్రామంలోని అన్ని చెరువులను ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ఇఇ ఆర్.వెంకటేశ్వర్లు, జెఇలు చంద్రమౌళి, వేణు, సురేశ్ పాల్గొన్నారు.

'నలంద' విద్యార్థికి ప్రథమస్థానం


ప్రజాశక్తి-కావలి



ఆపస్మా వారు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రతిభా పోటీలలో నలంద ఓలింపియాడ్ స్కూల్ విద్యార్థి టి.ప్రణీత్ కావలి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా నలంద విద్యా సంస్థల అధినేత ఎమ్‌డి.మజహర్ మాట్లాడుతూ తమ విద్యార్థి ఈ పోటీ పరీక్షలలో మొదటిస్థానం కైవసం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నలంద ఓలింపియాడ్ స్కూల్ డైరెక్టర్ ఎమ్‌డి. ఫహీమ్ మాట్లాడుతూ ఎటువంటి పోటీ పరీక్షలలోనైనా పాల్గొని వాటిలో తమవంతు సత్తాను ఎల్లప్పుడూ చూపిస్తూ ఉంటామని, అదే ఉత్సాహంతో రాబోయే పబ్లిక్ పరీక్షల్లో కూడా బాగా రాణిస్తామని తెలియజేశారు.

ఫణిభూషణ్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి



స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న వేమూరు ఫణిభూషణ్‌కు శ్రీ వెంకటేశ్వం యూనివర్శిటీ (యు.పి.) ఎలక్ట్రానిక్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇమేజ్ ప్రాసెసింగ్‌లో రీసెర్చ్ అంశం అయిన "ఎ నావెల్ ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నిక్ ఆఫ్ థర్మల్ వేవ్ ఇమేజింగ్ ఫర్ నాన్ డిస్ట్రెక్టివ్ ఎవాల్యుయేషన్"కు గానూ డాక్టరేట్ ప్రదానం చేశారు. నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సి.ఇ. విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కె.శాంతిసాగర్ రెడ్డి మార్గదర్శకులుగా వ్యవహరించగా వి.ఎస్.ఆర్. వి.జె.ఐ.టి.కి చెందిన ఇ.సి.ఇ.కి చెందిన డాక్టర్ పి.కిషోర్, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ (యు.పి.) అకడమిక్ డీన్‌లు పరీక్షించి, ధ్రువీకరించారు. ఈ క్రమంలో స్థానిక విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాదర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దొడ్ల ప్రత్యూష రెడ్డి, అకాడమిక్ ఇన్‌ఛార్జ్ దొడ్ల లిఖిత్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శేషయ్య, వైస్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని శకునాలపల్లి, కృష్ణంపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని రైతులందరూ ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని కోరారు. పంట వేసిన ప్రతిరైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. క్రాసింగ్ మొక్కజొన్న, సజ్జ వేసిన రైతులు తప్పనిసరిగా విత్తన కంపెనీల దగ్గర అగ్రిమెంటు రాయించుకోవాలని సలహా ఇచ్చారు. అనంతరం ఆయన వరి క్రాసింగ్ సజ్జ పంటలను క్షేత్రస్థాయిలో పరీక్షించి సలహాలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఎఇఒ వినోద్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని శ్రీకొలను, చిరమణ పంచాయతీల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిణి టి.రజిని ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.వసేనమ్మ పాల్గొని, వరి సెనగ పైర్లలో సస్యరక్షణ మెలుకవలు, ఆకర్షక, రక్షక పంటల ఉపయోగములు, విచక్షణ రహితంగా పురుగుల మందులు వాడటం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం గురించి డివిజనల్ ఇన్‌ఛార్జ్ లక్ష్మి వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ చిరంజీవి, విఎఎ తులసి, విహెచ్ఎ సంధ్యారాణి, ఎపి సిఎంసి మండల ఇన్‌ఛార్జ్ పి.సుబ్బరాయుడు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణకు జాగ్రత్తలు



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గండిపాలెం పి.హెచ్.సి. పరిధిలో ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఎఫ్.డి.సి. కార్యక్రమంలో భాగంగా అప్పసముద్రం లో వైద్యాధికారిని డాక్టర్ ఎన్.వినీత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేన్సర్ తొలిదశలో గుర్తించి పూర్తిగా నివారించవచ్చని ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కేన్సర్‌పై స్క్రీన్ నిర్వహిస్తున్నా రని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని స్త్రీలలో వచ్చే రొమ్ము, గర్భాశయ ముక ద్వారా కేన్సర్, పురుషుల్లో వచ్చే ప్రోస్టేట్ కేన్సరు, ఓరల్ కేన్సరు తదితర కేన్సర్లను తొలి దశలో గుర్తించడానికి ప్రతి గృహాన్ని సందర్శించి ఎం.ఎల్.హెచ్ పి, ఎ.ఎన్.ఎం, ఆశాకార్యకర్తలు ఈ సర్వేను నిర్వహిస్తా రని తెలియజేశారు. లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారిని పి.హెచ్.సి వైద్యాధికారి నిర్ధారిస్తానన్నారు. గండిపాలెం ఆశాకార్యకర్తల సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వెంకటసుబ్బయ్య ఆశాకార్యకర్తలకు, వైద్య సిబ్బందికి, ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఎన్‌సిడి సర్వేను వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ నెలలో జరిగే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్, పాఠశాలలు, కళాశాలలో ఉండే 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు మధ్యాహ్న భోజన అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను మింగించాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లో ఉండే విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె. కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు పూర్తిచేసి ఆన్‌లైన్ చేయాలన్నారు. జనవరి 30వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం (స్పర్ష్) ప్రతి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. సిహెచ్ఒ, సిహెచ్ శివకుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య, అంకమ్మ, సహాయకులు మన్సురలి పద్మావతి పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే

ప్రజాశక్తి-కొడవలూరు:భావితరాల భవిష్యత్తు విద్యార్థినీ విద్యార్థుల చేతుల్లోనే ఉందని సెట్నల్ నల్ సిఇఒ అంచనాల నాగేశ్వరరావు చెప్పారు. ఆయన మంగళవారం మండల కేంద్రమైన కొడవలూరు హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ తరగతులలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థు లు సన్మార్గంలో నడిస్తే భవిష్యత్తులో సమాజం కూడా సన్మార్గంలో అందుకు అవసరమైన విద్యను ఇప్పుడు అభ్యసించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజీ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఏకాగ్రత గ్రహించాలని అనవసర విషయాలపై దృష్టి పెట్టకూడదని చదువు సార్ధకం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట సుబ్బారావు, ఎంఇఒ వసంత కుమార్, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు వితరణ

ప్రజాశక్తి-విడవలూరు:స్థానిక పిఆర్ఆర్ అండ్ బిఎస్ డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్ కళాశాల అధ్యాపకులు కలసి మంగళవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.సుజాత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థులు ఎగ్జామ్స్ బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని కళాశా లకు మంచి పేరు తీసుకు రావాల న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వరి పైర్లను ఆశిస్తున్న తెగుళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలో ముంగలదొరువు, సౌత్ ఆములూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు జరిగాయి. మండల వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమాలలో ఎడిఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్ర స్తుతం రైతులు సాగుచేస్తున్న బిపిటి 5204 వరి రకాని కి పాముపొడ తెగులు ఆశిస్తోందని తెలిపారు. దీనిని నివారణ చేసుకుంటే దిగుబడులు తగ్గకుండా రైతులు మంచి లాభాలు గడించవచ్చని ఆయన తెలియజేశారు.కార్య క్రమంలో మత్స్యశాఖ అధికారి రమణమ్మ, గ్రామ వ్యవ సాయ సహాయకులు కావేరి, కుసుమ రైతులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు :ప్రతి రైతూ తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారిణి సిహెచ్ఎస్ లక్ష్మి కోరారు. ఆమె మంగళవారం మండలంలోని మిక్కిలంపేట గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు పంట నమోదు ఆవశ్యకతను వివరించి ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకొని బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలని సూచించారు. పంట పొలాలను ఆమె పరిశీలించి పాము పొడ తెగులు ఆశించి ఉందని దాని నివారణకు హెక్సా కొనజోల్ రెండు మిల్లీ లీటర్లు లెటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని ఇనమడుగు సెంటర్ ప్రాంతంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ లో వాసన్ ఐ కేర్ ఏపీజీబీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం పూర్తిస్థాయిలో విజయవంతమైంది. సందర్భంగా బ్యాంక్ మేనేజర్ చైతన్య కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంక్ ఖాతాదారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం తమకెంతో సంతోషంగా ఉంద న్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు, వాసన్ ఐకేర్ ఆప్తమాలజిస్ట్ రామకృష్ణ, పీఆర్వో రమేష్, ఈశ్వర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రసన్న, కాకాణి'లపై టిడిపి ధ్వజం


మాట్లాడుతున్న టిడిపి నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: జిల్లా రాజకీయాలలో పార్టీ ఫిరాయింపుదారులు నమ్మిన వారిని వెన్నుపోటు పొడిచే నైజమున్న నాయకులుగా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్యులని పెన్నా డెల్టా కమిటీ మాజీ చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవిని ఇప్పించినందుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆనం కుటుంబానికి ప్రతిఫలంగా వెన్నుపోటు పొడిచిన సంగతి జిల్లా ప్రజలు ఇంకా మరువలేదన్నారు. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదనంతరం జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రసన్నకు అసెంబ్లీ టికెట్ నిరాకరించడంతో ఎన్టీ రామారావును ఒప్పించి చంద్రబాబు నాయుడు టికెట్ ఇప్పించి గెలుపు కోసం శ్రమించారన్నారు. అనంతర కాలంలో తెదేపా పార్టీని వీడి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పక్షాన చేరి చంద్రబాబును వెన్నుపోటు పొడిచిన వ్యక్తిగా ప్రసన్నను ఆయన అభివర్ణించారు. పార్టీలు మారిన ఆ నాయకులు ఇద్దరు నేడు తమ పార్టీలో చేరిన కౌన్సిలర్లను ఫిరాయింపు దారులుగా మాట్లాడడం సరికాదన్నారు. గత జిల్లా పరిషత్ ఎన్నికలలో తాము ఓడిపోతామనిపించిన అప్పటి ఎమ్మెల్యే ప్రసన్న తనను జెడ్‌పిటిసి ఎన్నికల నుంచి విరమించుకోవాలని వేడుకున్న విషయం మరిచావా అంటూ ప్రశ్నించారు. రాజకీయాలలో సందర్భాన్ని బట్టి పార్టీలు మారడం సహజమే నన్నారు.ప్రజా సేవ కోసం ప్రత్యక్ష ఎన్నికలలో గెలిచిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని విమర్శించడం తగదన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని అనంతరం అభివృద్ధిపై దృష్టి పెట్టిన తమ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని విమర్శిస్తే వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు. గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పుని శిరోధారంగా భావిస్తూ వైకాపా నాయకులు ఇంటి పట్ట ప్రశాంతంగా ఉండకుండా గ్రామాలలో చిచ్చుపెట్టే కార్యక్రమాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్,అర్బన్ అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, వింజం రామా నాయుడు, పలువురు కౌన్సిలర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం షాపులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలాల్లోని కల్లు గీత కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన మద్యం షాపుల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ ఎస్ఐ షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ మేరకు మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్లుగీత కులాల వారికి మద్యం షాపుల కేటాయింపులో రిజర్వేషన్ కల్పించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గీత కులాలకు 18 మద్యం షాపులు కేటాయిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను పొందు పరచి ఉన్నారన్నారు. ఎవరైనా ఈ మద్యం షాపుకు దరఖాస్తు చేసుకోవాలంటే గీత కులాలకు సంబంధించి వారి సబ్ కులానికి చెందిన కుల దవీకరణ సర్టిఫికెట్, నివాసం సర్టిఫికెట్ సంబంధిత తహశీల్దార్ నుంచి తీసుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు రుసుం రూ.2 లక్షలను ఆన్లైన్లో చెల్లించి కుల దవీకరణ పత్రాలను పీడీఎఫ్ ద్వారా అప్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ షాపులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 5వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.

ఉచిత ఆహారానికి భద్రత

ప్రజాశక్తి-కోవూరు


మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ అనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత ఆహారానికి భద్రత కల్పించే దిశగా పని చేస్తుందని. ఆంధ్రప్ర దేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి తెలిపారు. కోవూరులో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ శాఖ ద్వారా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందించే వివిధ పథకాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. అవి వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను. అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా రాష్ట్రంలోని 43 వేల ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఈ పథకాన్ని విద్యార్థులకు సక్రమంగా అందుతుందా లేదా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా అనే విషయాలను కూడా పరిశీలిస్తామన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం సక్రమంగా అందు తుందా వారికి మెనూ ప్రకారం పెడుతున్నారా లేక ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను కూడా పరిశీలిస్తా మన్నారు. వీటితోపాటు చౌదరి కానాలకు ప్రభుత్వం ద్వారా అందించే బియ్యం కందిపప్పు, చక్కెర సక్రమంగా కార్డుదారులకు అందుతున్న లేదా అనే విషయాలను పరిశీలించడం జరుగు తుందన్నారు. కందుకూరు, కోవూరు వసతి గృహాల్లో వసతి విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సంబంధిత శాఖ డీడీలు ప్రజాప్రతినిధులు పరిష్కరిస్తారన్నారు.

రైతులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఉలవపాడు


మాట్లాడుతున్న అధికారి

మండలంలోని చాగోల్లు గ్రామంలో మంగళవారం జరిగిన రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కెవికెసైంటిస్ట్ అండ్ హెడ్ శ్రీ. ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో పండిస్తున్న మామిడికి ఆవశ్యకత గురించి ఇక్కడికి విచ్చేసిన జిల్లా అధికారులతో రైతులకు వివరించారు. . మరిన్ని పరిశోధనా పత్రాలను పంపించ డానికి సిద్ధంగా ఉన్నారు. త్వరలో జియో ట్యాగ్ ఉలవపాడు బంగినపల్లి మామిడి కి వచ్చే అవకాశం కోసం గట్టిగా కేవీకే సైంటిస్ట్ వారు ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అండ్ పిడి ఏపీఎంఐపి బి . శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రిప్పు , స్ప్రింక్లర్ల గవర్నమెంట్ వారు అందించే రాయితీల గురించి సవివరంగా వివరించారు. రైతులను మరిన్ని స్ప్రింక్లర్లకి, డ్రిప్పు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జిల్లా ఉద్యాన అధికారి ఎం వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మామిడిలో పూత, పిందె దశలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి పెరియవరం సీనియర్ సైంటిస్ట్ వివరిస్తారని ,రైతులకు అందుబాటులో ఉన్న ఉద్యాన రాయితీల గురించి వివరించారు.కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది వెంకటరావు , మామిడిరైతులు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణకు జాగ్రత్తలు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని ఇనమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్, మాట్లాడుతూ వాతావరణంలో వచ్చిన పలు మార్పుల కారణంగా ప్రజలు అనేక రకాలైన వ్యాధులతో బాధ పడుతున్నారన్నారు. దీనిని గుర్తించిన ప్రభుత్వాలు ప్రజల్లో ఎన్సీడీసీడీపై అవగాహన కల్పించేలా సర్వే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించా లన్నారు.కార్యక్రమంలో ఎన్సీడీసీడీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్, డాక్టర్ శాంతి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌వి ప్రభావతి, పిహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్వైజర్లు ఇలియాజ్, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ఎపిజిబి ముందంజ

ప్రజాశక్తి-కోవూరు

:ఖాతాదారులకు నకాలంలో మెరుగైన సేవలు అందించడమే కాకుండా వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల కూడా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ వైద్య శిబిరాలను నిర్వహిస్తూనే ఉందని ఏపీజీబీ రీజినల్ మేనేజర్ టి. మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇనమడుగు సెంటర్ ప్రాంతంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ కార్యాలయంలో మంగళవారం సన్ ఐ కేర్ ఆస్పత్రి వారి సహకారంతో ఏపీజీబీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఖాతాదారుకు ప్రజలకు నిర్వహించారు.



సిసికెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

ప్రజాశక్తి-కోవూరు

:పట్టణం లోని వ్యాపారస్తులు, కుదువ వ్యాపార స్తులు ప్రత్యేకంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు తమవంతుగా సహకరిం చాలని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు. కోవూరులోని పోలీస్టేషన్లో మంగళవారం ఆయన కోవూరు పట్టణంలోని కుదువ వ్యాపారస్తులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వలన పూర్తిస్థాయిలో నేరాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కోవూరు పోలీసేస్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారస్తులు పూర్తిస్థాయిలో సాంకేతికతను ఉపయోగిం చుకుని సీసీ కెమెరాల ఏర్పాటుకు తమవంతుగా సహకరిం చాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సత్యనారాయణ, పట్టణంలోని కుదువ వ్యాపారులు పాల్గొన్నారు.

ఉలవపాడులో పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి-ఉలవపాడు

మండలంలోని కరేడు పంచా యతీ అలగాయపాలెం గ్రామంలో వేరుశనగ రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి బి. తిరుమల జ్యోతి పాల్గొని మాట్లాడారు. వేరుశనగ పైరు పై రైతులు సూక్ష్మధాతు లోపం రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. జింకు లోపం వచ్చినప్పుడు మొక్కలు గిరసబారి పోతాయి. వేరుశనగలు పొగాకు అద్దె పురుగు కనబడినప్పుడు వెంటనే నవీన్ యు రాను 200 మిల్లీమీటర్లు ఒక ఎకరానికి పిలిచికారి చేయాలని తెలిపారు.